క్లుప్తంగా

ప్రజలు బయటకు వెళ్లొద్దు



లోలెవల్ వంతెనను పరిశీలిస్తున్న తహసీల్దార్

బేల: ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లొద్దని మండల తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దహెగాం, మణియార్‌పూర్ రెవెన్యూ గ్రామాల శివారుల్లోని వరదను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అప్రమత్తతగా ఉండాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గీత, నారాయణ, వరాడే విఠల్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలు



విరిగిన విద్యుత్ స్తంభం

బజార్‌హత్నూర్: మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు కడెం నది పరివాహక ప్రాంతాల్లోని పంటలు దెబ్బతిన్నాయి. అలాగే కొత్తపల్లి సమీపంలో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వరద దాటికి లోలెవల్ వంతెనలపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.

ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించిన అధికారులు

బోథ్: మండలంలో భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా 10 డీటీఆర్‌లు, 30 విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. మర్లపెల్లితో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పడిపోయిన డీటీఆర్‌లను విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ గురువారం పరిశీలించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. డీఈలు ప్రభాకర్, ఎడన్న, ఏడీ సుబ్రహ్మణ్యం, ఏఈ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉరుస్తున్న వసతిగృహం



తడిసిన వసతిగృహం గోడలు

తాంసి: మండలంలోని కప్పర్ల ఎస్సీ బాలుర వసతి గృహం వర్షానికి ఉరుస్తుంది. దీంతో గదులలో ఉండడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. 40 మంది విద్యార్థులు వసతి గృహంలోని డైనింగ్ హాల్‌లోనే ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరాతున్నారు.

గ్రామస్తులు చేపల వేట

బజార్‌హత్నూర్: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో బజార్‌హత్నూర్ చెరువు నిండి అలుగుపై నుంచి ప్రవహిస్తోంది. శుక్రవారం చేపలు అలుగుపై నుంచి దూకడంతో గ్రామస్తులు చేపలు పట్టే పనిలో నిమగ్నమయ్యారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ: భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయని అత్యవసరమైతే తప్పా బయటకు వెళ్లవద్దన్నారు. విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దన్నారు.

చేలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో వివేక్

జైనథ్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చేలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఏవో వివేక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలతో పంటలకు తెగుళ్లు సోకే అవకాశం ఉందన్నారు. ఆకులు ఎర్రబడితే 600 గ్రాముల కాపరాక్సీ క్లోరైడ్‌కు 20 గ్రాముల ప్లాంటమైసిన్, 200 లీటర్ల నీటిలో కలుపుకొని మొక్కల మొదల్లు తడిచేలా పిచికారీ చేసుకోవాలన్నారు.



ఇచ్చోడ: ఇచ్చోడ పీహెచ్‌లోకి చేరిన వరదనీరు



ఇంద్రవెల్లి: పొంగిపొర్లుతున్న వడగామ్ వాగు



తాంసి: మత్తడివాగులోకి భారీగా చేరిన వరద

జనజీవనం అతలాకుతలం

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అతలాకుతలమైంది. శుక్రవారం తెల్లవారుజామున నుంచి వర్షం కురిసింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. పంట చేలలో నీరు నిలిచింది. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఇంద్రవెల్లి: చెరువులో చేపలు పడుతున్న ప్రజలు



బోథ్: వాగును దాటుతున్న ఎంపీపీ, గ్రామస్తులు



సిరికొండ: కొట్టుకుపోయిన రిమ్మ రోడ్డు



ఉట్నూర్‌రూరల్: వంతెనపై ఇరుకున్న చెట్టు



తాంసి: బెల్సరీరాంపూర్‌లో కూలిన ఇల్లు



సిరికొండ: ధర్మసాగర్‌లో నీటమునిగిన పంటలు



నార్నూర్: భారీ వర్షానికి కోతకు గురైన ఎంపల్లితండా రోడ్డు



బోథ్: మర్లపల్లిలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న అధికారులు



ఉట్నూర్‌రూరల్: కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ బాలాజీ



నార్నూర్: కల్వర్టుపై నుంచి ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద

- ఇచ్చోడ: మండలంలోని దూబార్‌పేట్‌లో ఇళ్లలోకి వరదనీరు చేరింది. సిరిచెల్మ ఫైఓవర్ వంతెన వద్ద తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలోకి వరద వచ్చింది. వరదనీటికి శాశ్వత పరిష్కరం చూపడం లేదని దూబార్‌పేట్ గ్రామస్తులు రాస్తారోకో చేశారు.
- సిరికొండ: మండలంలోని చిక్‌మాన్ వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. నారాయణపూర్ చెరువు కట్ట తెగిపోవడంతో గ్రామంలోకి వరద నీరు చేరింది. పలు ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయి.
- ఇంద్రవెల్లి: మండలంలోని జైత్రంతండా, మామిడిగూడ, చిత్తబట్ట, గోపాల్‌పూర్, జెండగూడా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ముత్నూర్ త్రివేణి సంఘమం చెరువు నిండిపోయింది. వాల్గొండ, వడగామ్, అంజీ గ్రామాల్లో రోడ్లు కోతకు గురయ్యాయి.
- తాంసి: పెన్‌గంగ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సాగునీటి కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లు కొట్టుకుపోయాయి. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మత్తడివాగు నీటి మట్టం 276.10 మీటర్లకు చేరింది.
- బోథ్: ఆయా గ్రామాల్లో దాదాపు 1000 ఎకరాల్లో పంట నీటమునిగింది. మర్లపెల్లి పెద్ద వాగు, సొనాలు వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. భయంతో ప్రజలు పరుగులు తీశారు. పలు ఇళ్లు కూలిపోయాయి. నక్కలవాడ కరత్వాడ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ గ్రామం వంతెనపై నుంచి ప్రవహిస్తోంది.
- ఉట్నూర్‌రూరల్: మండలంలోని సాలెవాడ(కె) నుంచి పులిమడుగు వెళ్లే రోడ్డు మధ్యలోని వంతెన తెగిపోయింది. రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల్లోని వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇళ్లనుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు.
- నార్నూర్: మండలంలోని గుండాల వద్ద కుండాయి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎంపల్లి తండాకు వెళ్లే రోడ్డు కోతకు గురైంది. మాన్యాపూర్ చెరువులో భారీగా వరద నీరు చేరడంతో పంట పొలాలు మునిగిపోయాయి. మూడు రోజులుగా గిరిజనులు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నారు. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారి(కె) గ్రామాల మధ్యన ఉన్న కల్వర్టులపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

నేడు చెక్కులు పంపిణీ

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గంలోని పలువురి లబ్ధిదారులకు శనివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ రాథోడ్ సజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


రేపు విస్తృత స్థాయి జిల్లా సమావేశం

ఆదిలాబాద్‌రూరల్: మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23న జిల్లా కేంద్రంలోని న్యూ హౌజింగ్ బోర్డు కాలనీలో గల సంఘ భవనంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లూరి భూమన్న, దాసరి బాబాన్నలు ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

బోథ్: మండలంలోని మర్లపెల్లి గ్రామంలో పలు ఇళ్లలోకి వరదనీరు చేరింది. దీంతో శుక్రవారం బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ బాధిత కుటుంబాలను కలిసి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య, పిడుగు అశోక్ రెడ్డి, జక్కుల వెంకటేశ్, లడేవార్ తుకారాం, బారె భోజన్న, రవితేజ, నారాయణ పాల్గొన్నారు.

బోథ్ ఎస్సైగా రాము



బి. రాము

బోథ్: బోథ్ ఎస్సైగా బి. రాము గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బోథ్ ఎస్సైగా విధులు నిర్వర్తించిన రవీందర్ బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నిజామాబాద్ కమిషనరేట్ నుంచి వచ్చారు. బోథ్ ప్రజల సహకారంతో, శాంతి భద్రతలను కాపాడుతానని ఆయన పేర్కొన్నారు.

మొబైల్ పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: మొబైల్ పోగొట్టుకున్న, చోరీకి గురైనా బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 15 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి పోలీసు హెడ్‌క్వార్టర్‌లో శుక్రవారం బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత మూడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్‌లలో పోగొట్టుకున్న 21 మొబైల్ ఫోన్‌లను తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ వన్‌టౌన్‌లో 4, మావల పోలీస్ స్టేషన్‌లో 5, ఇచ్చోడలో 3, ఆదిలాబాద్‌రూరల్‌లో 2, గాదిగూడలో 1, తాంసిలో 1, ఉట్నూర్‌లో 1 రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. అదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ ఉమేందర్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న సలాం వరుణ్



నిరసన తెలుపుతున్న నాయకులు



మాట్లాడుతున్న మహేందర్ జాదవ్

ఎదులాపురం: మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు జగన్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు. మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ రాజకీయ పబ్బం గడుపుకోవడంలో భాగంగా ప్రజలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. మణిపూర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని, నాగా, కుకీ గిరిజనులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్‌రూరల్: మణిపూర్‌లో గిరిజన మహిళలపై అమానుషంగా ప్రవర్తించి, నగ్నంగా ఊరేగిస్తూ హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోవ దౌలత్‌రావ్, సాయిబాబాలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దీనికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బైరాన్ సింగ్, ప్రధాని నరేంద్ర మోదీ తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు.

నేరడిగొండ: మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని గిరిజన లంబాడాల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్త్రీని దేవతగా కొలిచే మన దేశంలో ఒక ఆదివాసీ గిరిజన బిడ్డలను నగ్నంగా ఊరేగింపు చేస్తుంటే ప్రభుత్వాలు, చట్టాలు, ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు.

ఆదిలాబాద్‌రూరల్: మణిపూర్‌లో మహిళలపై జరిగిన అత్యాచారం, హత్య దేశానికే సిగ్గు చేటని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సలాం వరుణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. బాధ్యులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యంత పాశవికంగా మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం,హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

ఉట్నూర్‌రూరల్: మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, అంబేద్కర్ అసోసియేషన్ డివిజన్ ఉపాధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నోటికి నల్లని గుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు. ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్నా.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదన్నారు. నిత్యం మహిళలు, బడుగు బలహీన ప్రజలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కొల్లూరి స్వామి, ఆత్రం ఉపేందర్, జాడి వెంకటేశ్, జుబేర్‌ఖాన్, జాడి లక్ష్మిపతి, కల్యాన్‌రాథోడ్, వాసు, సుశీల్, సోహెల్, భూమన్న, సత్తన్న పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..



బోథ్ మండలంలోని పొచ్చర జలపాతానికి భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో పర్యాటకులు జలపాతాన్ని చేసేందుకు శుక్రవారం అధికసంఖ్యలో తరలివచ్చారు. అయితే జలపాతం దగ్గరగా వెళ్లి ప్రమాదకరంగా ఫొటోలు దిగుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని పలువురు ప్రశ్నిస్తున్నారు. – బోథ్

అదుపుతప్పిన ఆర్టీసీ బస్



తాంసి: కరంజి(టి) నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు అర్లి(టి) గ్రామం వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఎదురుగా వచ్చి వ్యక్తిని తప్పించే క్రమంలో అదుపు తప్పింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. జేసీబీ సాయంతో స్థానికులు బస్‌ను బయటకు తీశారు. రోడ్డు గుంతలుగా ఉండడం, వర్షపునీరు నిల్వడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

'ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణే లక్ష్యం'



నియామక పత్రం అందుకుంటున్న నాయకులు

నేరడిగొండ: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మైలారం బాలు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గోనే అడెల్లు అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సింగారపు స్వామి, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి రాజేశ్వర్, మాతంగి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా గస్కంటి మోహన్, ప్రచార కార్యదర్శిగా గజ్జల అశోక్, కార్యవర్గ సభ్యులు, బిక్కి గంగాధర్, కొత్తపల్లి భూమేష్, సొన్న నవీన్, కొలిపాక అశోక్, సలహాదారులుగా గోనే అడెల్లు, జిల్లా కమిటీ బాధ్యులుగా గస్కంటి రవి, చిర్ర రామదాసు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీ అందించాలని వినతి

బోథ్: మండలంలో ఆయిల్‌ఫాం సాగు చేస్తున్న రైతులకు అందాల్సి రాయితీ విడుదల చేయాలని రైతులు ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను కలిసి విన్నవించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా ఆయిల్ ఫాం సాగు చేయాలని ప్రభుత్వం సూచిస్తేనే సాగు చేశామని, కానీ రాయితీలు ఇప్పటికీ అందలేదన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

రోడ్డుపై నాట్లు వేసి నిరసన

ఖానాపూర్: పట్టణంలోని రోడ్డు వైడింగ్(విస్తరణ) పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఖానాపూర్ ప్రధాన రహదారిపై పలు చోట్ల వరినాట్లు వేసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం మాట్లాడారు. పనులు ప్రారంభించి రెండేళ్లవుతున్నా పూర్తి చేయడం లేదన్నారు. రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని.. త్వరగా పూర్తి చేయాలని కోరారు. పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నా.. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు కిశోర్‌నాయక్, అమానుల్లాఖాన్ పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

నేరడిగొండ: 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం ముగిసింది. 2021–23 వరకు ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను రైతు వేదికలో బీఆర్పీలు చదివి వినిపించారు. 32 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు రూ.1లక్ష 85వేల వరకు రికవరీ, రూ.15 వేల జరిమానా విధించినట్లు ఈజీఎస్ ఏపీవో వసంత్‌రావు తెలిపారు. నాగమల్యాల్, లఖంపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో అత్యధికంగా రికవరీ, ఫెనాల్టీలు ఉన్నాయన్నారు. డీఆర్‌డీఏ కిషన్, ఏపీడీ రాథోడ్ రవీందర్, అసిస్టెంట్ పీడీ సిద్దిఖ్, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎస్టీఎం నరేందర్, ఎస్ఆర్పీ కొమురయ్య పాల్గొన్నారు.